www.aksharadarbar.com
మంగళవారం 23, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :70 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ తొలగింపు

- తాత్కాలిక చైర్మన్ గా మెరుగు శ్రీనివాస్
- ఈనెల 25న నూతన చైర్మన్ ఎన్నిక

2

నర్సంపేట పీఏసీఎస్ కార్యాలయం

కోటంచ అభివృద్ధికి రూ.12 కోట్లు

2

- పనుల్లో జాప్యం ఉండొద్దు..
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్న అటెండెన్స్

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలల సంరక్షణ విభాగంలోని కొందరు అధికారులు, ఉద్యోగులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విధుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. నియంత్రించాల్సిన మహిళ శిశు సంక్షేమ శాఖలోని కొందరు అధికారులు అక్రమార్కులకు తమ వంతు హెల్ప్ చేస్తూ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఫలితంగా వివిధ జిల్లాల్లో బాలల సంరక్షణ విభాగం పరిధిలో పనిచేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది. తాజాగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా బాలల సంరక్షణ విభాగానికి చెందిన బాల రక్ష భవన్ కార్యాలయంలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు కాల పరిమితి ముగిసిన తర్వాత ప్రభుత్వం తమను రెన్యువల్ చేయకపోయినా విధులకు హాజరవుతున్నట్లు ఆన్ లైన్ ద్వారా అటెండెన్స్ వేసుకుంటుండటం చర్చనీయాంశమైంది. దీనిపై ఈ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

–అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- ముగిసిన ఉద్యోగుల కాంట్రాక్టు కాల పరిమితి
- వివిధ కారణాలతో రెన్యూవల్ చేయని ప్రభుత్వం
- అయినా విధులకు హాజరవుతున్నట్లు ఉద్యోగుల అటెండెన్స్
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు
- ఇదీ భూపాలపల్లి జిల్లా బాల రక్ష భవన్ ఆఫీసు వ్యవహారం
- చర్యలు తీసుకుంటామన్న జిల్లా సంక్షేమ అధికారి

02

ఇష్టారాజ్యం

కూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి

3

- చిన్నపాటి గాలికే కూలిన గ్యాడర్లు
- నాసిరకం పనుల వల్లే అంటున్న ప్రజలు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం
- నిధులు లేక మధ్యలోనే నిలిపివేత

రేపటి నుంచే కేసీఆర్ బస్సు యాత్ర

3

మిర్యాలగూడలో ప్రారంభం

నేడు మడికొండ జన జాతరకు ముఖ్యమంత్రి రేవంత్

భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

బీజేపీని ఎదుర్కొనేది బీఆర్ఎస్సే

- కాంగ్రెస్ పార్టీకి ఆ దమ్ము లేదు
- కడియం, అరూరి విశ్వాసఘాతకులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల బీఆర్ఎస్ సమావేశాలకు హాజరు

మతత్వ బీజేపీ పార్టీని ఎదుర్కొనేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని, కాంగ్రెస్ పార్టీకి దమ్ము లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం ఆయన వరంగల్ నగరంలో పర్యటించారు. కాంగ్రెస్, బీజేపీల తీరుపై విరుచుకపడ్డారు. సొంత బిడ్డ జైల్లో ఉన్నప్పటికీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగోగుల కోసం బీజేపీపై పోరాడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్తున్న మాటలు నమ్మి రెండోసారి మోసపోవద్దని కేటీఆర్ ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ విశ్వాస ఘాతకులని, బీఆర్ఎస్ పార్టీని నమ్మించి మోసం చేశారని కేటీఆర్ అన్నారు.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

భూపాలపల్లి జిల్లా బాల రక్ష భవన్ కార్యాలయం

- ముగిసిన ఉద్యోగుల కాంట్రాక్టు కాల పరిమితి
- వివిధ కారణాలవల్ల రెన్యువల్ చేయని ప్రభుత్వం
- అయినా విధులకు హాజరవుతున్నట్లు ఉద్యోగులు అటెండెన్స్
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు
- ఇదీ భూపాలపల్లి జిల్లా బాల రక్ష భవన్ ఆఫీసు వ్యవహారం
- చర్యలు తీసుకుంటామన్న జిల్లా సంక్షేమ అధికారి

ఇష్టారాజ్యం..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలల సంరక్షణ విభాగంలోని కొందరు అధికారులు, ఉద్యోగులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విధుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. నియంత్రించాల్సిన మహిళ శిశు సంక్షేమ శాఖలోని కొందరు అధికారులు అక్రమార్కులకు తమ వంతు హెల్ప్ చేస్తూ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఫలితంగా వివిధ జిల్లాల్లో బాలల సంరక్షణ విభాగం పరిధిలో పనిచేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది. తాజాగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా బాలల సంరక్షణ విభాగానికి చెందిన బాల రక్ష భవన్ కార్యాలయంలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు కాల పరిమితి ముగిసిన తర్వాత ప్రభుత్వం తమను రెన్యువల్ చేయకపోయినా విధులకు హాజరవుతున్నట్లు ఆన్ లైన్ ద్వారా అటెండెన్స్ వేసుకుంటుండటం చర్చనీయమైంది. దీనిపై ఈ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

నిబంధనలు ఇవి...

వివిధ ప్రభుత్వ శాఖల్లో స్టాఫ్ కొరత ఉన్నందున ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగులను నియమిస్తుంది. నిబంధనల ప్రకారం వీరి ఉద్యోగ కాలపరిమితి ఏడాది. కాలపరిమితి ముగియకముందే ప్రతి సంవత్సరం చివరలో ఈ ఉద్యోగుల కాలపరిమితిని వారి పనితీరు సంతృప్తికరంగా ఉంటే ఎప్పటికప్పుడు సర్కారు మరో ఏడాది కోసం రెన్యువల్ చేస్తుంది. ముఖ్యంగా కాంట్రాక్టు పద్ధతి నియమితులయ్యే ఉద్యోగులను సంవత్సరంలో పదకొండో నెల గడవగానే ఆయా శాఖలో మరో ఏడాది కోసం కాలపరిమితి కోసం రెన్యువల్ ప్రక్రియ మొదలుకానుంది. తద్వారా కాల పరిమితి ముగిసేలోపు ప్రభుత్వం నుంచి రెన్యువల్ ఉత్తర్వులు రాగానే పొంది కాంట్రాక్టు ఉద్యోగులు విధుల్లో యదావిధిగా కొనసాగుతారు. ప్రభుత్వం నుంచి రెన్యువల్ కాకపోతే కాల పరిమితి ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ కాంట్రాక్టు ఉద్యోగులు విధులకు హాజరు కారాదనేది నిబంధన. సంబంధిత అధికారులు కూడా రెగ్యులర్ కాని సదరు ఉద్యోగులను విధుల్లోకి అనుమతించకూడదు.

మరి భూపాలపల్లిలో...

భూపాలపల్లి జిల్లా బాల రక్ష భవన్ కార్యాలయంలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగుల కాల పరిమితి గత మార్చి నెలాఖరుతో ముగిసింది. వీరిద్దరిపై వచ్చిన కొన్ని ఆరోపణలకు సంబంధించి విజిలెన్స్ విచారణ జరుగుతుంది. దీనికి తోడు పార్లమెంటు ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో సదరు కాంట్రాక్టు ఉద్యోగుల కాంట్రాక్టు రెన్యువల్ కాలేదు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ ఒకటి నుంచి ఆ ఉద్యోగులు ఇద్దరు కూడా విధులకు హాజరు కావడం, కార్యాలయం అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేయడం వంటిది జరగవద్దు. అయినా ఈ ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు విధుల్లో కొనసాగుతు న్నట్లు ఆన్ లైన్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి రెన్యువల్ పొందని కాంట్రాక్టు ఉద్యోగులను సంబంధిత అధికారులు అనుమతిస్తుండటం ప్రస్తుతం ఈ శాఖలో చర్చనీయాంశమైంది. అంతేకాదు కాంట్రాక్టు ఉద్యోగుల్లో కొందరు తప్పుడు సర్వీస్ ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం పొందారనే ఆరోపణలు కూడా లేకపోలేదు.



ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్న అటెండెన్స్

మా దృష్టికి వచ్చింది..

సంక్షేమ శాఖ భూపాలపల్లి జిల్లా అధికారి

కాల పరిమితి ముగిసిన తర్వాత భూపాలపల్లి జిల్లా బాల రక్ష భవన్ కార్యాలయంలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు విధులకు హాజరవుతున్నట్లు, ఆన్ లైన్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సంక్షేమ శాఖ భూపాలపల్లి జిల్లా అధికారి చెప్పారు. ఆయన్ను మంగళవారం 'అక్షర దర్బార్' వివరణ కోసం ఫోన్ ద్వారా సంప్రదించగా తమ శాఖ యాప్ ద్వారా సదరు ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు అటెండెన్స్ వేసుకుంటున్నట్లు తెలియగానే ఆ ఇద్దరు ఉద్యోగుల పేర్లను డిలీట్ చేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఆ ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు అటెండెన్స్ నమోదు చేయడం కొనసాగితే సమస్య తలెత్తనున్నందున తమ శాఖ యాప్ నుంచి ఆ ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగుల పేర్లను నేడో రేపో తొలగిస్తామని డీడబ్ల్యూవో చెప్పారు.

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ తొలగింపు

తాత్కాలిక చైర్మన్ గా మెరుగు శ్రీనివాస్

ఈనెల 25న నూతన చైర్మన్ ఎన్నిక

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ గా నాలుగేళ్లుగా విధులు నిర్వహించిన మోరాల మోహన్ రెడ్డిని తొలగించి తాత్కాలిక చైర్మన్ గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్ కు బాధ్యతలు అప్పగించారు. పీఏసీఎస్ చైర్మన్ మోరాలా మోహన్ రెడ్డిపై మార్చి 17న మెజార్టీ సభ్యులు అవిశ్వాసాన్ని ప్రకటించారు. కాగా అవిశ్వాస సమావేశానికి ముందే చైర్మన్ మురాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, అవిశ్వాసం నిర్వహించాలి కానీ ఫలితాలు వెల్లడించకూడదని డీసీవో సంజీవరెడ్డికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి అవిశ్వాసాన్ని వీడియో రికార్డ్ చేసి ఫలితాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అనంతరం పీఏసీఎస్ మాజీ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి

హైకోర్టును ఆశ్రయిస్తుండడంతో నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి అడ్డంకిగా మారింది. ఇటీవల హైకోర్టు మొరాల మోహన్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ నూతన చైర్మన్ ఎన్నుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డీసీవో సంజీవరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంజీవరెడ్డి గత శనివారం ప్రత్యేక ఉత్తర్వులు ఇస్తూ పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు అదేవిధంగా తాత్కాలిక చైర్మన్ గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాసుకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా నూతన చైర్మన్ ఎన్నిక కోసం ఈ నెల 25న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు.

కాగా మోరాల మోహన్ రెడ్డి పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలుపొంది ఆ తర్వాత అప్పటి బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడంతో చైర్మన్ పదవి వరించింది. నాటినుంచి అవిశ్వాసం కోసం కాంగ్రెస్ డైరెక్టర్లతో పాటు బీఆర్ఎస్ డైరెక్టర్లు సైతం ఎదురుచూశారు. ఈ క్రమంలోనే అవిశ్వాసానికి డీసీవోకు నోటిసులు అందించారు. దీంతో మార్చి 17న డీసీవో సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాసం నిర్వహించగా నెగ్గింది. కాగా, ఈనెల 25న జరిగే చైర్మన్ ఎన్నికల్లో మహేశ్వరం సొసైటీ డైరెక్టర్ బొబ్బల రమణారెడ్డి నూతన చైర్మన్ గా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

గంజాయిని నియంత్రించాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

అక్షర దర్బార్,వరంగల్ ప్రతినిధి: జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నియంత్రణపై డీసీపీ రవీందర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాసంస్థల సమీపంలో గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ డీసీపీ రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేదని, జిల్లా సరిహద్దుల నుంచి రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. గంజాయి స్మగ్లింగ్, వ్యసనానికి పాల్పడితే 8712661111 కు ఫిర్యాదు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య అధికారి వెంకటరమణ, డీఈవో వాసంతి, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏసీపీలు నందిరాం నాయక్, కిరణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి సదానందం, అగ్రికల్చర్ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి

గాలివానకు కూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి

- చిన్నపాటి గాలికే కూలిన గ్యాడర్లు
- నాసిరకం పనుల వల్లే అంటున్న ప్రజలు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం
- నిధులు లేక మధ్యలోనే నిలిపివేత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గాలివాన బీభత్సానికి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. వివరాల్లోకి వెళ్తే.. జయశంకర్ భూపాలపల్లి-పెద్దపల్లి జిల్లాలను కలుపుతూ ముత్తారం మండలం ఓడేడు-టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి మధ్యలో మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి వీచిన గాలి దుమారానికి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా వేసిన గ్యాడర్లు కొట్టుకపోయి పక్కనే తాత్కాలికంగా నిర్మించిన రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో వాహనదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. నాసిరకంగా పనులు చేయడం వల్లే నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి

ఖమ్మం కాంగ్రెస్‌లో ఉత్కంఠ

నామినేషన్ వేసిన ఆర్ఆర్ఆర్...

అక్షర దర్బార్, ఖమ్మం: ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం లోక్ సభ స్థానానికి పలువురు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క తమ కుటుంబ సభ్యులకు టికెట్ కోసం ఢిల్లీ స్థాయిలో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ కురవృద్ధుడు రామ సహాయం సురేందర్ రెడ్డి వారసుడు రామసహాయం రఘురాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ఉన్నారు. తనకు టికెట్ వస్తుందనే ధీమాతో ఉన్న రఘురాం రెడ్డి తన అనుచరులతో మంగళవారం ఖమ్మంలో నామినేషన్ దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

రేపటి నుంచే కేసీఆర్ బస్సు యాత్ర

మిర్యాలగూడలో ప్రారంభం

అక్షర దర్బార్, హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఈ క్రమంలో బుధవారం నుంచి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బస్సు యాత్ర ప్రారంభం కానుంది. కేసీఆర్ యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్, ప్రణాళికలు అన్ని సిద్ధం చేశారు. ఈ యాత్రకు సంబంధించిన బస్సు(తెలంగాణ ప్రగతి రథం)కు మంగళవారం తెలంగాణ భవన్ లో ప్రత్యేక పూజలు చేయించారు. ఏప్రిల్ 24 నుంచి 17 రోజుల పాటు ఈ బస్సు యాత్ర కొనసాగనుండగా.. మిర్యాలగూడలో ప్రారంభమై మే 10న సిద్దిపేటలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో తాము గెలిచిన స్థానాలతో పాటు మరిన్ని సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా కేసీఆర్ దాదాపు ప్రతి పార్లమెంట్ పరిధిలోని రెండు, అంతకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహించను న్నారు. కేసిఆర్ యాత్రతో గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం రానుంది. పార్టీకి వైభవం తీసుకురావడానికి పార్టీ అధినేత వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.

దొంతిని విమర్శించే స్థాయి పెద్దికి లేదు

బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్

మాట్లాడుతున్న మంద యాకయ్య గౌడ్

అక్షర దర్బార్, చెన్నారావుపేట : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి లేదని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎం ఒరగ పెట్టారని విమర్శించారు. ఎమ్మెల్యే మాధవరెడ్డిపై అవాకులు చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపెల్లి నరయ్య గౌడ్, జోరు వీరయ్య, కుండే కుమారస్వామి,తోట రాము, మెంతుల రమేష్, తిరుపతి రెడ్డి, ఎడ్ల మురళి, లక్క రాజు, ఎల్ల గౌడ్, లక్క విజేందర్, గుగులోత్ నాని, కోరే కట్టయ్య, రవి, ఆరె మహేందర్, మసక కట్టయ్య పాల్గొన్నారు..

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మందపల్లి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, దుగ్గొండి : ఇటీవల విడుదలైన తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మందపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా హెచ్ఎం కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ.. పాఠశాల నుంచి మొత్తం ఏడుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో సీట్లు పొందినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఏసిక శ్రీరామ్, పుట్టపాక యశ్వంత్, రేవూరి పూజిత, తుమ్మలపల్లి అశ్లేష, కనుకుల కిరణ్మయి, కూనమల్ల వైష్ణవిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



కాంగ్రెస్ లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రేగొండ జెడ్పీటీసీ సాయిని విజయతో పాటు, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల నుంచి సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

నిత్య పెళ్లి కొడుకు

ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఒకరికి తెలియకుండా మరొకరిని అలా ఐదుగురిని పెళ్లి చేసుకున్న నిత్య పెళ్లి కొడుకు బండారం ఎట్టకేలకు బయటపడింది. ఫిబ్రవరిలో సుందరయ్య నగర్ కు చెందిన సారిక అనే అమ్మాయిని ఇంట్లో నుండి తీసుకెళ్లి రాజేష్ అనే వ్యక్తి వివాహం చేసుకున్నాడు. దీంతో సారికను ఆమె తల్లిదండ్రులు వెతక సాగారు. ఈ నేపథ్యంలో సారిక తల్లిదండ్రులు రాజేష్ గురించి ఆరా తీశారు. ఈ క్రమంలో రాజేష్ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్న వ్యవహారం బయటపడింది. ఒకరికి తెలియకుండా మరొకరిని పెళ్లి చేసుకుని వేర్వేరు చోట్ల కాపురాలు పెట్టి ఎవరికి అనుమానం రాకుండా ఇన్నాళ్లు రాజేష్ నెట్టుకొచ్చాడు. చివరకు ఐదో వివాహం చేసుకున్న ఆయన భాగోతం బయటపడింది. రాజేష్ పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

మరో కేసులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

అక్షర దర్బార్ జయశంకర్, భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ డి.నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మండలం కొంపల్లి శివారు వైటింక్లెయిన్ కాలనీలో సర్వే నెంబర్ 186/1లో జరిగిన భూకబ్జా విషయమై కొత్త హరిబాబు, కొత్త దశరథం, కట్ల పూర్ణచందర్ తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కేసు విషయంలో కట్ల పూర్ణచందర్ ను అరెస్ట్ చేశామని, పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు భూపాలపల్లి సీఐ నరేష్ తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కొత్త దశరథంను ఓ కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు పంపిన విషయం విధితమే.

కట్ల పూర్ణచందర్ ను విచారిస్తున్న సీఐ నరేష్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

కోటంచ అభివృద్ధికి రూ.12 కోట్లు..

- పనుల్లో జాప్యం ఉండొద్దు..
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, రేగొండ: కోటంచ ఆలయ అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు మంజూరయ్యాయని, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం ఆయన మండలం లోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 900 ఏళ్ల చరిత్ర కలిగిన కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. రూ.3.77 కోట్ల వ్యయంతో గర్భాలయం పునర్నిర్మాణం, విమాన గోపురం, అర్ధ మండపం, మహా మండపం, రూ.5 లక్షలతో అద్దాల మండపం, రూ. 1.10 లక్షలతో ఆళ్వార్ నిలయం, రూ.7.50 లక్షలతో పాకశాల నిర్మాణం, రూ.40 లక్షలతో అన్నదాన సత్రం, రూ.30 లక్షలతో భక్తుల క్యూ లైన్ ఏర్పాటు, రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, రూ.5.50 కోట్లతో 11 కాటేజీ గదుల నిర్మాణం, రూ.50 లక్షలతో సాలహారంతో ప్రహరీ నిర్మాణం, రూ.30 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణం, రూ.50 లక్షలతో కార్యాలయ భవన నిర్మాణం, రూ.50 లక్షలతో అర్చక క్వార్టర్స్ నిర్మాణం, రూ.9.50 లక్షలతో రేగొండ కొడవటంచ మధ్య ఆర్చి గేటు పెండింగ్ పనుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రానున్న జనవరికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈవో మహేష్, ప్రదాన అర్చకులు బుచ్చమాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ రవి, ఆలయ సిబ్బంది శ్రవణ్, సుదర్శన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ తండాలో ఘనంగా గుడి పండుగ

అక్షర దర్బార్, నెక్కొండ : మండలంలలోని సూరిపల్లి గ్రామం రాంపూర్ తండాలో మంగళవారం గుడి పండగ కార్యక్రమాన్ని తండావాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకలకు టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల ప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, మాదాటి శ్రీనివాస్, రావుల మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడి పండుగ వేడుకల్లో పాల్గొన్న సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- పరకాలలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

పరకాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

అక్షర దర్బార్ , పరకాల : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. పరకాలలోని రాజిపేట, అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన 47, ఉర్దూ మీడియం పాఠశాలలో 48, 50 పోలింగ్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సామగ్రిని పరిశీలించారు. ఆర్డీవో చాంబర్లో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పరకాల పురపాలక కమిషనర్ నర్సింగం, ఎంపీడీవో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా, డాక్టర్ పెసరు

అక్షర దర్బార్, పరకాల : దామెర మండలం పులుకుర్తి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు, జీపీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని దుగ్గొండి మండల అభివృద్ధి అధికారిని అరుంధతి ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సమ స్యపై ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ ఇన్చార్జీ డీఈ మంగ్యానాయక్, ఏఈ మౌనిక, ఎంపీవో శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అరుంధతి

ఎన్పీడీసీఎల్ ఉద్యోగినిపై సస్పెన్షన్ వేటు..

- ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫలితం

అక్షర దర్బార్, గోదావరిఖని: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఎలక్షన్ కమిషన్ కొరడా ఝులిపిస్తుంది. తాజాగా ఓ విద్యుత్ ఉద్యోగినిపై సస్పెన్షన్ వేటు వేసింది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నందుకు ఎన్పీడీసీఎల్ విద్యుత్ ఉద్యోగి తులసిని విద్యుత్ శాఖ అధికారులు సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉల్లంఘించి కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సమావేశంలో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి ఎన్పీడీసీఎల్ ఉద్యోగిని తులసి పాల్గొన్నారు. తమ దృష్టికి రావడంతో సుమోటోగా స్వీకరించిన విద్యుత్ ఉన్నతాధికారులు తులసిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

అక్షర దర్బార్, రేగొండ: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని గోరికొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత అన్నారు. మంగళవారం హిందీ పండిట్ మహమ్మద్ ఇషాక్ అలీ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాలలో జరిగింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 33 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అలీ అభినందనీయుడని కొనియాడారు. అనంతరం మహమ్మద్ ఇషాక్ అలీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నందిగామ పాఠశాల హెచ్ఎం అనురాధ, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా బాధ్యులు రాజభాపు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహమ్మద్ ఇషాక్ అలీని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు